## క్లుప్తంగా

### ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటికే తలంబ్రాలు

**చౌటుప్పల్ :** శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా భద్రాచలం శ్రీసీతారాముల కల్యాణానికి నేరుగా హాజరుకాని వారికి ఆర్టీసీ సువర్ణ అవకాశం కల్పిస్తోందని నార్కట్‌పల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎం.వెంకటమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలంబ్రాల కోసం రూ.116 చెల్లించి రసీదు పొందాలన్నారు. నేరుగా భద్రాచలంలో జరిగే కల్యాణం వద్దకు వెళ్లి తలంబ్రాలు తెచ్చుకునే అవకాశం లేని ప్రతి ఒక్కరూ తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు స్థానిక కార్గో సెంటర్‌ను సంప్రదించాలన్నారు. పట్టణ కేంద్రంలో 35మంది తలంబ్రాల బుకింగ్ చేసుకున్నారని ఆర్టీసీ ఉద్యోగులు రామచంద్రం, పి.యాదయ్య తెలిపారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక

**రాజాపేట :** మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం సర్పంచ్ నాగిర్తి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొంగిడి సునీతారెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బొంగోని ఉప్పలయ్యను, వార్డు సభ్యుడు రామిడి మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**ఆలేరురూరల్ :** మండలంలోని పటేల్‌గుడెం గ్రామంలోని రైతులకు నల్లగొండ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్యాక్స్ డైరక్టర్ గవ్వల బాలరాజు, సర్పంచ్ పులగం పద్మయాదిరెడ్డి, బ్యాంక్ సిబ్బంది అనిల్ రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక

**మోత్కూరు :** మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామ కల్లుగీత సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూదగాని రాములు, కార్యదర్శిగా పొన్నగాని యాదగిరి, ఉపాధ్యక్షులుగా గాదెగాని లక్ష్మీనర్సయ్య, సభ్యులుగా మెరుగు నర్సయ్య, అంబటి లక్ష్మయ్య, నాతి నర్సయ్య, అంబటి రమేష్, బైరగాని శంకర్, అంబటి చిన్నసోమయ్య ఎన్నికయ్యారు. ఎన్నికల పర్యవేక్షకుడిగా భువనగిరి సహకార సంఘం ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ వ్యవహరించారు.

### ఘనంగా అటవీ దినోత్సవం

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంలో అటవీ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వన నర్సరీలో విధులు నిర్వహిస్తున్న కూలీలను మార్కెట్ చైర్మన్ గడ్డం దశరథ గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వన సంరక్షకుడు కందడి అంజిరెడ్డి, కూలీలు బీరయ్య, అండాలు, స్వప్న, భాగ్యమ్మ, సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మామిడి తోటల పరిశీలన

**గుండాల :** ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న మామిడి తోటలను ఉద్యాన శాఖ అధికారి ఎస్.కె.నసీమా మంగళవారం పరిశీలించారు. సుమారు 65 ఎకరాల్లో మామిడి తోటలు దెబ్బతిన్నాయని ప్రాథమికంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. ఆమె వెంట వస్తాకొండూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీశైలంతో పాటు రైతులు శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్రం

**భూదాన్‌పోచంపల్లి :** కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక హరిస్తుందని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. ఏప్రిల్ 5న చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడురు బుచ్చిరెడ్డి, జంగయ్య, వసంత, అంజి, నర్సింహ, పాండు, రంగారెడ్డి, జనార్దన్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**మోత్కూరు :** మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు పరిధిలో ఇందిరానగర్ కాలనీకి చెందిన జిట్టా బాలకృష్ణ మృతి చెందాడు. మంగళవారం బాలకృష్ణ మృత దేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్ రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయనవెంట జిట్ట సోమయ్య, చంద్రయ్య, భిక్షం, దాసరి మహేష్, మహేందర్, కనకయ్య, స్వామి, యాకు, కొంగరి మల్లేష్, నవీన్ పాల్గొన్నారు.

### ఇంటి పన్ను చెల్లించాలి



ఇంటి పన్ను వసూలు చేస్తున్న అధికారులు

**మోత్కూరు :** ఇంటి పన్ను సకాలంలో చెల్లించి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛందంగా ఇంటి పన్నులను చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్చి 31నాటికి ఇంటి పన్నులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రాంబాబు, నర్సింహాచారి, బుర్ర సంతు, శ్రీను, విక్రమ్‌రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో నిలువ నీడ కరువు



పాత బస్టాండ్ వద్ద ఎండలో బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు



భువనగిరి ఏరియా ఆస్పత్రి వద్ద..

- బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల అవస్థలు
- బస్సుల కోసం రోడ్లపైనే పడిగాపులు
- పట్టించుకోని అధికారులు

**భువనగిరిటౌన్ :** ఓ వైపు ఎండలు మండుతున్నాయి. మరోవైపు సమయానికి రాని బస్సులు.. వీటికి తోడు పట్టణంలో బస్ షెల్టర్ల కరువు. దీంతో బస్‌స్టాప్‌ల వద్ద బస్సులు, ఇతర వాహనాల కోసం ప్రయాణికులు రోడ్లపైనే నిలబడి ఎదురు చూడాల్సి వస్తోంది. ఎండల తీవ్రతకు తలదాచుకునేందుకు బస్ షెల్టర్లు లేక ఇబ్బందులు పడుతూ ప్రమాదకరంగా రోడ్డు పక్కనే నిలబడుతున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారుల ఇబ్బందులు వర్ణనాతీతం. బస్ షెల్టర్ లేక బస్సులను రోడ్డు మధ్యలోనే ఆపి ప్రయాణికులు ఎక్కడం, దిగడం చేస్తున్నారు.

**ప్రయాణికులకు నిలువ నీడ కరువు..**

భువనగిరి పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడిన తరువాత పట్టణానికి వచ్చే ప్రయాణికుల సంఖ్య పెరిగింది. పట్టణంలోని పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రభుత్వం జూనియర్ కళాశాల, హైదరాబాద్ చౌరస్తా వద్ద బస్ షెలర్లు లేవు. దీంతో వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల కోసం పట్టణానికి వచ్చే ప్రజలు నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్నారు. 'ఆర్టీసి బస్సులో ప్రయాణించండి- క్షేమం గా గమ్యస్థానం చేరుకోండి' అని ప్రచారం చేస్తున్న ఆర్టీసి అధికారులు బస్‌షెల్టర్లపై దృష్టి పెట్టడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్ షెల్టర్లు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

**బస్ షెల్టర్లు నిర్మించాలి**



పట్టణంలో బస్‌షెల్టర్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిపడాల్సి వస్తోంది. ఎండలకు ఎండుతూ.. వానకు తడుస్తూ బస్సులు, ప్రైవేటు వాహనాల కోసం రోడ్లపైనే ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధాన కూడళ్లల్లో బస్సు షెల్టర్లు నిర్మించాలని కోరుతున్నాం.

– రఫియొద్దీన్, భువనగిరి

## కనులపండువగా రథోత్సవం



రామన్నపేట : రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నాయకులు

**రామన్నపేట :** మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ శంభు లింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవ వేడుకలను కనులపండువగా నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో అన్నదానం చేసిన 1993–94బ్యాచ్ పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, ఆలయచైర్మన్ సత్తయ్య, శౌరిధర్‌రెడ్డి, లింగయ్య, స్వా మి, ఠాకూర్ బలరాంసింగ్, రంగయ్య, సతీష్, మధు, మల్లేశం, సోమయ్య, బాబురావు, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

## కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం



నినాదాలు చేస్తున్న బీఎస్పీ నాయకులు

**ఆలేరురూరల్ :** టీఎస్‌పీఎస్సీలో ప్రశ్నపత్రాల లీకేజీని నిరసస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని లో రైల్వేగేటు వద్ద కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు వల్లూరి సుధాకర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉప్పల జహంగీర్, జిల్లా మహిళా కన్వీనర్ పసునది సంతోష, శ్రీశైలం, మండల అధ్యక్షుడు సంగీ నవీన్, లావణ్య, కార్తీక్, జ్యోతి, లలిత, బెన్ని పాల్గొన్నారు.

## రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి



దెబ్బతిన్న పంట పొలాన్ని పరిశీలిస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ :** ఇటీవల కురిసిన వడగళ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మోగిలిపాక, ఎం.తుర్కపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. వర్షానికి దెబ్బతిన్న పంటపొలాలు పరిశీలించి మాట్లాడారు. ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అధికారులతో అంచనా వేయించి త్వరగా పరిహారం అందేవిధంగా చూడాలన్నారు. గతంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, నాయకులు పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, సామ రాంరెడ్డి, బెలిద నాగేశ్వర్, బొల్ల శ్రీను, గరిసే రవి, పలుసం సతీష్, బద్దం సంజీవ రెడ్డి, పాశం స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు కేటాయించిన స్థలం పరిశీలన

**యాదగిరిగుట్ట రూరల్:** మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలోని 294 సర్వే నంబర్‌లో భూ నిర్వాసితులకు కేటాయించిన స్థలాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. స్ట్రక్చర్ వాల్యుయేషన్‌లను ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, విద్యుత్ శాఖలతో కలిసి సర్వే చేశారు. ఈ స్థలంలో లేఅవుట్ చేసి బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న తండా వాసులకు పునరావాసం కల్పిస్తామని తెలిపారు. ఆయన వెంట ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ ఖుర్షీద్, ఇరిగేషన్ ఏఈఈ శ్రవణ్, ఆర్‌అండ్‌బీ ఏఈ భరత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుప్రియ, ఆర్‌అండ్‌బీ జేఈ కరుణాకర్, పంచాయతీ రాజ్ అధికారులు సర్వేయర్‌లు తదితరులున్నారు.

### ఆరో రోజూ కొనసాగిన దీక్ష

**యాదగిరిగుట్ట రూరల్:** బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న లప్పానాయక్ తండా వాసులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, పరిహారం అందించాలని గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం ఆరో రోజుకు చేరుకుంది. తమకు ఇచ్చిన హామీ మేరకు దాతర్‌పల్లి గ్రామంలో 294 సర్వే నంబర్‌లో లేఅవుట్ చేసి, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందించాలని కోరారు. వ్యవసాయ భూములకు సంబంధించి నష్ట పరిహారం పూర్తిగా అందించాలన్నారు. తమకు న్యాయం జరిగే వరకు దీక్షను ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ బుజ్జి, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, బిచ్యా నాయక్, తండా వాసులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఉగాది వేడుకలు




రామన్నపేట : ఉగాది వేడుకలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఆత్మకూరు(ఎం): ఉగాది వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



గుండాల : అనంతారం ప్రాథమిక పాఠశాలలో..

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని గౌతమ్ స్కూల్‌లో మంగళవారం ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పంచాంగ శ్రవణంలో ఆకట్టుకున్నారు. తెలుగు నూతన సంవత్సర విశేషం, గొప్పదనాన్ని పాఠశాల ప్రిన్సిపల్ చిందం గణేశ్వర్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చిందం శ్రీలేఖ, ఉపాధ్యాయులు జిలాని, అక్షిత, సతీష్, మనోహర్, మాలతి, మమత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్, సరస్వతి విద్యాలయంలో ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ చైర్మన్ పూర్ణచందర్‌రాజు, కరస్పాండెంట్ పావని కోటేశ్వరి, సరస్వతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు పంజాల నర్సయ్య, విష్ణు, సుధాకర్ పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి హైస్కూల్, వివేకానంద హైస్కూల్‌లలో మంగళవారం శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలను మామిడి తోరణాలతో అలంకరించారు. ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు తిరుగుల మల్లికార్జున్, గంగుల నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జీవీఎస్ఎస్ మణి అస్మా పాల్గొన్నారు.

**గుండాల :** మండలంలోని అనంతారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామనర్సయ్య, గ్రామస్తులు నవీన్ గుప్తా, రాజిరెడ్డి, యాకూబ్, చామల శివప్రసాద్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి సర్వే చేయిస్తున్నాం : ఆర్డీఓ



అఖిలపక్ష నాయకులతో మాట్లాడుతున్న భువనగిరి ఆర్డీఓ భూపాల్‌రెడ్డి

**భువనగిరిటౌన్ :** పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన 444 డబుల్‌బెడ్‌రూం ఇళ్ల జాబితాపై మరోసారి సర్వే చేయిస్తున్నామని భువనగిరి ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో అఖిల పక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వే చేయడం కోసం రెవెన్యూ సిబ్బందితో కూడిన 17 టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేయడం కోసం క్షుణంగా విచారణ చేయిస్తున్నామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మరమ్మతులు, మౌలిక వసతుల కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు సంబంధించిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుపో తానన్నారు. ప్రతి రోజు 30 దరఖాస్తులు పరిశీలించే విధంగా చర్య తీసుకుంటున్నామన్నారు. వార్డుల్లో సర్వే చేసే సమయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని నిజమైన సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, డీఏఓ మందడి ఉపేందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## రూ.13.30కోట్లతో ఆలేరు మున్సిపల్ బడ్జెట్



బడ్జెట్‌ను చదివి వినిపిస్తున్న మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్

**ఆలేరురూరల్ :** ఆలేరు మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 13.50 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశం ప్రారంభంలో మున్సిపల్ కమిషనర్ ఎ.మారుతీప్రసాద్ బడ్జెట్ అంశాలను చదివి వినిపించారు. వార్షిక బడ్జెట్‌లో వివిధ ఆదాయ మార్గాలు, వ్యయ అంచనాలపై కౌన్సిలర్లు, అధికారులు చర్చించారు. పారుగు సేవల సిబ్బంది వేతనాలకు రూ.1.96 కోట్లు, పారిశుధ్య నిర్వహణకు రూ. 50.35లక్షలు, విద్యుత్ బిల్లులకు రూ. 85.50 లక్షలు, హరిత హారం కోసం రూ.54.40 లక్షలు, మౌలిక వసతులకు రూ. 18.36 లక్షలు, మిగిలిన బడ్జెట్ సీసీ రోడ్లు, మురిగి కాలువలు, వాటర్ వర్క్స్, పార్కులు, వైకుంఠ ధామాల నిర్మాణాలకు కేటాయించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, వైస్ చైర్మన్ మాధవివెంకటేష్, కౌన్సిలర్లు బేతిరాములు, నర్సింహులు, శ్రీకాంత్ శ్రీకాంత్, భూపతి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్

**బొమ్మలరామారం :** మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని శ్రీ తిరుమలనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం స్వామివారికి అభిషేకం, పూజ హారతులు చేశారు. రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్ మంగళవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, అభివృద్ధి కమిటీ నిర్వాహకురాలు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, రంగా రామాగౌడ్, గుల్లని మహేష్, జమాలొద్దీన్, బూడిద రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భూపతి శ్రీనివాస రావు, తిర్మణి నాగరాజు గౌడ్, మదిరే మహేష్, చీర్ల కృష్ణ,బుడిద సాయి కుమార్ గౌడ్,మనుక రాజు, చీర్ల మహేష్, బాబు యాదవ్, నర్సింహ యాదవ్ పాల్గొన్నారు.

## తాగు నీటి కోసం ఖాళీ బిందెలతో రాస్తారోకో



ఖాళీ బిందెలతో రాస్తారోకో చేస్తున్న మహిళలు

**వలిగొండ :** తాగు నీటి కోసం మండల కేంద్రంలోని పాత తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని కాలనీ వాసులు ఖాళీ బిందెలతో మంగళవారం పట్టణంలోని మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. 15 రోజుల నుంచి తాగు నీరు రావడం లేదని పంచాయతీ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోలేదని ఆరోపించారు. నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గర్దాసు నరసింహ, కూర శ్రీనివాస్, ధ్యానబోయిన యాదగిరి, వేముల లక్ష్మయ్య,ఉండాది యాదమ్మ, సరితా, లక్ష్మమ్మ, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

**భువనగిరిటౌన్ :** విద్యార్థినిని లైంగికంగా వేధించిన జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్‌పై కఠిన చర్యలు తీసుకుని, పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రాహం వద్ద వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ అమ్మాయిలను లైంగికంగా వేధిస్తున్నారని, అతనిపై పోక్సో కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గుర్తింపు రద్దు చేసి విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రావుల రాజు, కొడారి వెంకటేశం, బందారు రవివర్ధన్, బాసాని మహేందర్, బట్టు రామచంద్రయ్య, తంగళ్లపల్లి రవికుమార్, చిలుకమారి గణేష్, ఇమ్రాన్, దాసరి లక్ష్మయ్య, లావణ్య, లలిత, జ్యోతి, రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



వలిగొండ : కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న కూరెళ్ల విఠలాచార్య

**వలిగొండ :** మండలకేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఆత్మీయ భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధురకవి డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్, పలుసం సతీష్, పాలకూర వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల శ్రీనివాస్, హరికిషన్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఉగాది కవి సమ్మేళనం**

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం త్రివేణి సాహితీ సంఘం, కేవీటీ స్పోర్ట్స్ క్లబ్, శ్రీ సూర్య యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు త్రివేణి సాహితీ సంఘం అధ్యక్షుడు గుంటి దయానందు, ప్రధానకార్యదర్శి గజ్జెల రామకృష్ణ మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు గంట ముందు తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



క్షతగాత్రులను పరామర్శిస్తున్న ప్రమోద్‌కుమార్

**భువనగిరిటౌన్ :** వలిగొండ మండలం టేకుల సోమారం వద్ద బస్సు ప్రమాదంలో గాయాలైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. మంగళవారం బస్సు ప్రమాదంలో గాయాలపాలై వారిని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రమాద బాధితులను స్థానిక ఏరియా ఆస్పత్రికి తీసువస్తే ఒక్కరిని కూడా అడ్మిట్ చేసి వైద్యం అందించలేని స్థితిలో భువనగిరి ఏరియా ఆస్పత్రి ఉందని ఆరోపించారు. ఏరియా ఆస్పత్రిలో డీఎంహెచ్ఓ, ఆసుపత్రి సూపరింటెండెంట్ అందుబాటులో లేరన్నారు. కేవలం ముగ్గురు డాక్టర్లు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కైరంకొండవెంకటేశం, సలావుద్దీన్, దాసరి మధు, కాకునూర్ మహేందర్, దేవేందర్, పడిగెల ప్రదీప్, వడిచర్ల శరత్ పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**మహా సభలను విజయవంతం చేయాలి**

**మోత్కూరు :** ఈ నెల 24 , 25 తేదీల్లో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించనున్న గ్రామీణ పేదల సంఘం మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు కొంగ రి మల్లేష్ కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మహా సభలకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులుగా హాజరవుతున్నారన్నారు.

**జన చైతన్య యాత్రను..**

**భువనగిరిటౌన్ :** మార్చి 28న భువనగిరికి వస్తున్న సీపీఎం జన చైనత్య యాత్రను జయప్రదం చేయాలని వామపక్ష, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు పిలునిచ్చారు. మంగళవారం ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, వైఎస్‌ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహార్, నాయకులు కొమ్ము లక్ష్మయ్య, నర్సింహ, ఏశాల అశోక్, రామచంద్రయ్య, నర్సింగ్‌రావు, రాజేష్, ఉన్నారు.

**గుంతకండ్ల దామోదర్‌రెడ్డికి సన్మానం**

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మంగళవారం కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంతకండ్ల దామోదర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, భీష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఆంజనేయులు, అమృతారెడ్డి, కర్నాటి శంకరయ్య, కానుగు వెంకటయ్య, బీమిడి మోహన్‌రెడ్డి, పాండురంగచారి, రాజయ్య, రజాక్, ఆగయ్య, వసంత, బుచ్చయ్య పాల్గొన్నారు.

**ఇసుక రవాణాను అరికట్టాలి**

**అడ్డగూడూరు :** అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిర్రగూడూరు కోటమర్తి గ్రామాల శివారులోని బిక్కేరు వాగులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కడియం సోమన్న, యాదగిరి, దీన్‌దయాల్, వేల్పుల బంగారి, మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవం**

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలోని మహమ్మాయికాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్షోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల వంటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.పద్మ, అంగన్‌వాడీ టీచర్లు పారిజాత, శివరాణి పాల్గొన్నారు.

## జనరిక్ మందులపై అవగాహన కల్పించాలి

**భువనగిరిటౌన్ :** ప్రభుత్వం జనరిక్ మందులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఇన్‌చార్జ్ ఎస్ .వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో జనరిక్ మెడిసిన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి మండల కేంద్రంలో ఒక జనరిక్ మెడికల్ దుకాణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి జహంగీర్, నర్సింహ, అనురాధ, మల్లేశం, బాలరాజు, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ సమస్యలు పరిష్కరించాలని వినతి


**గుండాల :** ధరణి పోర్టల్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. గుండాల మండలంలోని రెవెన్యూ గ్రామాల్లోని సర్వే నంబర్లలో అధికంగా తప్పులు దొర్లాయన్నారు. ఆయన వెంట పలువురు రైతులు తదితరులు ఉన్నారు.

## రైతులను ఆదుకోవాలి

**ఆత్మకూరు(ఎం):** ఇటీవల కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఆయన వెంట బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భిక్షపతి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ డిమాండ్ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో సూపరిండెంట్ శ్రీనివాస్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చ మున్సిపల్ అధ్యక్షుడు బండారు మహేందర్‌రెడ్డి, ఐలయ్య, యాదిరెడ్డి, జంగయ్య, బాతరాజు గణేష్, లింగస్వామి, కడారి కల్పన, సాయికుమార్, స్వప్న, శివ ఉన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని మొరిపిరాలలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సామ తిరుమలరెడ్డి, పాఠశాల శాస్వత దాత చింతపట్ల వినుకర్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్ దేవేళ్ళ శ్రీధర్‌బాబు, ప్రధానోపాధ్యాయులు యాస పద్మారెడ్డి పాల్గొన్నారు.